# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# మనిషి దుఃఖము యెక్క ప్రారంభము




వ్రాసిన వారు : Edward Hughes

అనువాదము చేసినవారు: పూసల రాజు

వివరించిన వారు : Byron Unger; Lazarus

దత్తత చేసుకున్న వారు : M. Maillot; Tammy S.


కథ 2 నుండి 60


**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


**తెలుగు** Telugu







మీరు దేవుని వలే
అవుతారు అని విని. “అవ్వ
ఆ చెట్టు యొక్క ఫలమును
కావాలనుకొన్నది. ఆమె
సర్పము మాటలు వినెను
మరియు ఆ ఫలమును
తినెను.
3
అవ్వ దేవుని తిరస్కరించిన తరువాత ఆదామును
కూడా ఆ ఫలమును తినుటకు నడిపించెను. “లేదు
నేను దేవుని యొక్క మాటను తిరస్కరించను” అని
ఆదాము చెప్పియుండి యుండవలెను.
4
ఆదాము మరియు అవ్వ
పాపము చేసినతరువాత, వారు తాము దిగంబరులమని
తెలుసుకొని, అంజూరపు ఆకులను కుట్టి తమకు కచ్చడలను చేసుకొని
వారికి వారు కప్పుకుని దేవుని సన్నిదినుండి తొలగి పొదలో దాగొనిరి.
5
చల్లని సాయంకాలమున దేవుడు తోటలోనికి వచ్చెను. ఆదాము అవ్వ
ఏమి చేసిరో ఆయనకు తెలుసు. ఆదాము అవ్వను నిందించెను,
అవ్వ సర్పమును నిందించెను. దేవుడైన యెహొవా సర్పమును
శపింపించెను. స్త్రీ ప్రసవవేదనతో పిల్లలను కనును. ఆదామా నీ
పాపమునిమిత్తము భూమి శపించబడి ముండ్ల తుప్పలను
మరియు గచ్చిపొదలను మొలిపించును. నీవు
ప్రతీదినము శ్రమించి చెమటూర్చి
ఆహారము తిందువు.
6
దేవుడు ఆదామును
అవ్వను అందమైన
తోటనుండి బయటకు వెళ్ళగొట్టెను. వారు
పాపము చేసినందున, జీవమునిచ్చు దేవుని నుండి వారు
విడదీయబడెను.! దేవుడు వారిని బయటపెట్టుటకు
ప్రకాశవంతమైన కత్తిని చేసెను. దేవుడు ఆదాముకు
అవ్వకు చర్మపు బట్టలను చేసెను. దేవుడు
ఎక్కడనుండి ఆ
చర్మమును తెచ్చెను?
7
ఆసమయములో ఆదామునకు అవ్వకు కుటుంబము కలిగెను. వారి మొదటి
కుమారుడు, కైయీను, తోటమాలిగా ఉండెను. వారి రెండవ కుమారుడు, హేబేలు,
గొఱ్ఱెల కాపరిగా ఉండెను. హేబేలు యొక్క అర్పణలను లక్ష్యపెట్టెను హేబేలు యొక్క
అర్పణలను లక్ష్యపెట్టెను.
8

దేవుడు కైయీను యెక్క అర్పణలను లక్ష్యపెట్టలేదు. కైయీను విక్కిలి కొపము తెచ్చుకొనెను. కాని దేవుడు చెప్పెను. “నీవు సరైనదిచేసినట్లైతే, నీవు అంగీకరింపబడకుందువా?”



9

కైయీను యెక్క కోపము పోలేదు. కొంచెము సేపటి తరువాత అతడు పొలములో హేబేలు మీదపడి దాడిచేసెను–మరియు అతనిని చంపెను!



10

యెహూవా నీ తమ్ముడైన హేబెలు ఎక్కడున్నాడని కయీను నడుగగా అతడు నేనెరుగనని అబద్ధము చప్పెను. నాతమ్మునికి నేను కావలివాడనా అనెను? దేవుడు కయీనును శిక్షించెను తననుంచి వ్యవసాయము చేసే సామర్థ్యన్ని తీసివేసి అతనిని ఒక దేశ దిమ్మరిగా చేసెను.



11

కైయీను దేవుని యెక్క సన్నిదినుండి వెళ్ళిపొయెను. అతడు ఆదాము అవ్వ యెక్క కుమార్తెను వివాహము చేసుకొనెను. వారు కుటుంబముగా ఎదిగెను. కైయీను యెక్క మనమళ్ళ మరియు గొప్ప మనముళ్ళతొ అతను కనుగొనిన పట్టణాని త్వరగా నింపెను.



12

ఆదే సమయములో ఆదాము అవ్వ యెక్క కుటుంబము త్వరగా పెరిగెను. ప్రజలు ఆ రోజులలో ఈ రోజులకంటె ఎక్కువ కాలం జీవించేవారు.



13

అవ్వకు కుమారుడైన షేతు జన్మించినాడు. అవ్వ చెప్పెను, దేవుడు హేబేలునకు ప్రతిగా నాకు షేతును ఇచ్చాడు. షేతు దైవభక్తి గలవాడై అతడు 912 సంవత్సరాలు జీవించి అనేక మంది పిల్లలను కనెను.



14













మనిషి దుఃఖము యెక్క ప్రారంభము

దేవుని యొక్క వాక్యమునుండి ఒక కథ, బైబిలు గ్రధము,

దీనిలో కనబడుతుంది

ఆదికాండము 3-6

"మీయొక్క పద ప్రవేసము కాంతిని ఇస్తుంది."
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యేహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!